## డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పదోన్నతిపై బదిలీ

**-నూతన డిఎం అండ్ హెచ్ఓగా డాక్టర్ రఘునాథ్‌స్వామి నియామకం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి**

**అక్టోబరు 5, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పధోన్నతిపై ఖైరతాబాద్ జోన్ డిఎంఅండ్‌హెచ్ఓగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓగా డాక్టర్ టి.రఘునాధస్వామి (డిఎంహెచ్ఓ) నియమితులయ్యారు. ఆయన శుక్రవారం మేడ్చల్ కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో బాధ్యతలు తీసుకుంటారని సమాచారం. మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పధోన్నతి పొంది బదిలీ సందర్భంగ గురువారం రాష్ట్ర ఆర్థికశాఖ,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావును సిద్దిపేట్‌లోని క్యాంపు ఆఫీస్‌లో కలిసి ఆశీస్సులు అందుకున్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## మహేశ్వరంలో మారుతున్న రాజకీయ సమీకరణలు

**-ప్రధాన పార్టీల మధ్య నువ్వానేనా అన్నట్టుగా ప్రచారం**

**-పొద్దుగాలా ఈ పార్టీలో... సాయంత్రం ఇంకో పార్టీలో**

**-అంతు పట్టని జనం నాడితో అయోమయంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు**



**మహేశ్వరం అక్టోబర్ 4 (ప్రభాతవార్త)**

మహేశ్వరం నియోజకవర్గంలో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులుత్వరలో జరుగనున్నా శాసన సభ ఎన్నికల్లో ప్రజలు ఎవ్వరికి పట్టం కడుతారోననే భయందోళనల మధ్య క్షణ క్షణం ఉత్కంట భరితంగా మారుతుంది.అధికార బిఆర్ఎస్ పార్టీ నుంచి పి సబితా ఇంద్రారెడ్డి పేరు మాత్రం బిఆర్ ఎస్ అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్యమం త్రి కెసిఆర్ తొలి జాబితలోనే ప్రకటన చేసిన విషయం అందరికి తెల్సిందే. ఇదిలా ఉండగా మిగితా ప్రధాన రాజకీయ జాతీయ పార్టీలు మాత్రం ఇంతవరకు పార్టీ అభ్యర్థులను ఖరారు చేయకపో వడంతో ఈ రెండు పార్టీలలోని రాజకీయ నాయకులు తమకు టికేట్ దోరుకుతుం దనే అశతో ఎవ్వరికి వారే పోటాపోటిగా టికేట్ కోసం శాయ శక్తుల ప్రయత్నాలు చేస్తునే ఉన్నారు. కాంగ్రేస్ పార్టీలో టికేట్ కోసం అనేక మంది రంగంలో ఉన్న ప్పటికి ఇద్దరి ముగ్గురి మధ్యనే ప్రధాన పోటి కొనసాగుతుందనే ప్రచారం కూడా కొనసాగుతుంది. ఇటీ వల కాంగ్రేస్ పార్టీ టికేట్ కోసం పలువురు కాంగ్రేస్ పార్టీలో సీనియర్ నాయకులు తమకు టికేట్ ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ పెద్దలతో పాటు డిల్లీలోని ఎఐసిసి పెద్దల దగ్గరకూడా పైరావీలు కొన సాగిస్తున్నారు. కొందరు మాజీ టిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మరికొందరు ప్రస్తుతం టిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో ఇలా కొమిరెడ్డి వెంకట్‌రెడ్డి,బట్టి విక్రమార్క ఇలా అనేక సీనియర్ నాయకులతో టికేట్ అశిస్తున్నా స్థానిక బడంగ్‌పేట్ మేయర్ చిగురింత నర్సింహ్మరెడ్డి నియోజక వర్గంలో సీనియర్ నాయకుడు దేపాభాస్కర్‌రెడ్డి, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ ఎనుగు జంగారెడ్డి తోపాటు పలువురు కాంగ్రేస్ పార్టీలో సీనియర్ నాయకులు టికేట్ రేసులో కొనసాగుతున్నారు.ఎన్నికల నోటిపికేషన్ తేది దగ్గర పడుతున్న కాంగ్రేస్ పార్టీలో మాత్రం అభ్యర్థుల ఎంపికల్లో గందరగోళం ఏర్పడి నందునా కాంగ్రేస్ పార్టీలోని ముఖ్యనాయకు లతోపాటు సీనియర్ నాయకులు ఆందోళనకు గురవుతున్నారు.ఎన్నికల సమయం దగ్గరపడుతున్నదునా ప్రచారానికి సమయం లేకపోవడంతో పార్టీ ముఖ్యనేతలు కొంత దిగాలు చెందుతున్నారు.గురువారం వారం ఒరకు తాజా సమాచారం చిగురింత నర్సింహ్మరెడ్డికే టికేట్ కేటాయించినట్లు ప్రచారం జరుగు తుంది. ఇంకా అధికారికంగా ప్రకటించవల్సి ఉంది. జాతీయ రాజకీయ పార్టీ బిజెపి పార్టీలో కూడా కొం త గందర గోళంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.గత శాసన సభ ఎన్నికల్లో బిజెపి నుంచి పోటి చేసిన నాయకుడు అందేల శ్రీరాములే తిరిగి రంగంలో ఉంటారనే ప్రచారం బలంగా కొనసాగు తున్నా స్థానికంగా మాత్రం బిజెపి పార్టీలో బిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎట్టి పరిస్థితిలో స్థానికంగా మాజీ మంత్రి టి దేవేందర్‌గౌడ్ కుమారుడు టి వీరేందర్‌గౌడ్‌కే టికేట్ దక్కుతుందనే ప్రచా రం కూడా జరుగుతుంది. వీరిద్దరి మధ్యనే ప్రధానంగా పోటి ప్రచారం కొనసాగుతుంది.ఇద్దరు కూడా బిసి సామాజిక వర్గానికి చేందిన వారు కావడంతో టికేట్ కోసం గట్టిగానే ప్రయత్నాలు చేస్తు న్నారు.ఒకరు యాదవ సామాజిక వర్గానికి చేందిన వారు కాగా, మరోక్కరు గౌడ సామాజిక వర్గానికి చెందిన వారు. ఈ ఇద్దరిలో ఎవ్వరిని కూడా తక్కవ అంచనలు వేయడానికి వీలుండదనే అభిప్రాయం ఉంది. శ్రీరాములుయాదవ్. ఈ రెండు కులాల వారికి మహేశ్వరం నియోజకవర్గంలో ఒటు బ్యాంక్ శాతం కూడా బలంగా ఉందనే ప్రచారంఉంది. ఇద్దరు కూడా ఎవ్వరికి వారే అంచనలతో ముందుకు సాగుతున్నారు. తన తండ్రి దేవేందర్‌గౌడ్ మహేశ్వరం నియోజకవర్గంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి లో కీలక భుమికి పోషించారనే విశ్వాసంలో వీరేందర్‌గౌడ్ ఉండగా తాను గతంలో ఈ ప్రాంతము నుంచి పోటి చేసి అనాతి కాలంలోనే పేద మధ్య తరగతి ప్రజలకు మరింత దగ్గరగా మారానని అనమ్మకంతోనే తిరిగి ప్రజల మధ్యకు పోవడానికి ఉత్స హంతో ఉన్నాననే నమ్మకంతో శ్రీరాములు యాదవ్ కొనసాగుతున్నారు. ఇక ఈ ప్రాంతంలో శాసన సభ్యుడుగా, మంత్రిగా సంవత్సరాల తరబ డిగా ఈ ప్రాంతం అభివృద్దికి అహర్నిశలు కృషి చేస్తున్న తనకు మూడవ సారి పట్టం కడుతారని బిఆ ర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పనులతో ముందుకు పోతున్నారు.చిగురింత పారిజాత నర్సింహ్మరెడ్డి స్థానికంగా రాజకీయంగా ఈ ప్రాంతంలో ప్రజలమధ్యన జీవిస్తు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్నానని తనకే పట్టము కడుతారనే నమ్మకంతో ముందుకు సాగుతున్నారు.

## షాద్‌నగర్ గడ్డకు.. కృష్ణమ్మ నీరు అందించేది కెసిఆరే



షాద్‌నగర్ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్



**న-రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్**

**- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పక్కా ఆర్ఎస్ఎస్ వాది**

**- ప్రతిపక్షాలపై నిప్పులు చేరిగిన మంత్రి కెటిఆర్**

**- 1760 డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ, బంజార భవన్‌కు శంకుస్థాపనలు**

**- హాజరైన మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఇందిరా, కిష్టాయ్య**

**- ఎమ్మెల్యే అంజన్నపై ప్రశంస వర్షం కురిపించిన మంత్రి**

**షాద్‌నగర్, అక్టోంబర్ 5, (ప్రభాతవార్త) :**

పాలమూరు - రంగారెడ్డి జిల్లాల ప్రాజెక్టు ద్వార కొల్లాపూర్, ఉదండాపూర్, కరివేన, ఏదుల, లక్నాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చక చక జరుగుతున్నాయని, అనంతరం లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ద్వార ముఖ్యమంత్రి కేసీఆర్ షాద్‌నగర్ గడ్డకు కృష్ణమ్మ నీరు అందిస్తారని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలిక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు నూతన మున్సిపల్ భవనాన్ని ప్రారంభించి, నందిగామ, షాద్‌నగర్ మున్సిపాల్ పరిధిలో నిర్మించిన 1760 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందజేశారు. అదేవిధంగా బంజార భవన్‌కు శంకుస్థాపన చేసి షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళాజాత బృందం తెలంగాణ ఉద్యమ పాటలు పాడుతూ సభ ప్రాంగనాన్ని రక్తికట్టించారు. స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు మంత్రి కేటీఆర్‌తో పాటు గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఇందిరా, భీష్వకిష్టయ్య, రంగారెడ్డి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ ఛైర్మన్ రాజావరప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ... రాష్ట్రంలో తొమ్మిది సార్లు అధికారం కట్టపెడితే ఏమీ చేయలేని కాంగ్రెస్ పార్టీ నేడు ఒక్క సారి ఛాన్స్ ఇచ్చి చూడండి అంటూ మాట్లాడటం హాస్యస్పదంగా ఉందని, అసలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నమ్మేటోల్లే లేరని మంత్రి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఎలా ఉందో, రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలే ఒక్కసారి ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కాల్చుకుతింటారని, మళ్లీ మూడు గంటల కరెంటే దిక్కు అవుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఎంపీ కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అనుమానాలు ఎక్కువ అని అలాంటి వారికి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పనులు కనిపించవని మంత్రి తనదైన శైలిలో విమర్శించారు. గతంలో 200 వందల ఫించన్ ఇవ్వలేని వారు నేడు 4000 ఫించన్ ఏలా ఇవ్వగలరని, కాంగ్రెస్ గ్యారంటీ స్కీంలు ఇచ్చేది లేదు.. చచ్చేది లేదని ప్రజలు వాటిని నమ్మొద్దని అన్నారు. ఎన్నికలు వస్తున్నందున కాంగ్రెస్, బీజేపీలు సంక్రాంతి గంగిరెద్దుల్లా వస్తుంటారు పోతుంటారని వారు రాష్ట్ర ప్రజలకు చేసే మేలు ఏం ఉండదని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవాలని చూసిందని అనడం హాస్యస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ప్రజల అండదండ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పుష్కలంగా ఉన్నాయని, ఏ పార్టీలో చేరాల్సిన అవసరం తమ పార్టీకి లేదని ఆయన తెల్చి చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కరుడు గట్టిన ఆర్ఎస్ఎస్ వాది అని ఆ పార్టీ పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి అమరేందర్ సింగ్ స్వయన అన్నారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారని, మళ్లీ అధికారం కట్టబెడితే మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకొస్తారని ఆయన ప్రజలకు తెలిపారు. రైతు భీమ, రైతు బంధు, బీసీ బంధు, ఉచిత కరెంటు, షాదిముబారక్, కళ్యాణలక్ష్మీ, డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ వంటి పథకాలతో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.

### షాద్‌నగర్ గడ్డ ఎమ్మెల్యే అంజన్న అడ్డ...

షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభ వేదికపై స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మంత్రి కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. ఉద్యమ కాలం నాటి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఉన్న నేత అంజన్న అని, ఎల్లవేళలా షాద్‌నగర్ అభివృద్ధి కోసమే పరితపిస్తుంటాడని మంత్రి కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి తొలి జడ్పీటీసీ స్థానాన్ని గెలిపించి పార్టీకి కొండంత దైర్యాన్ని ఇచ్చిన వ్యక్తి మీ అంజన్న అని అన్నారు. షాద్‌నగర్‌కు వస్తుంటే నేడు ఎమ్మెల్యే విజయోత్సవ సభలా ఉందని, అడుగడుగున అభిమానులు చూపిస్తున్న ప్రేమ అమోగమని అన్నారు. అభిమానుల ఉత్సహం చూస్తుంటే ముచ్చటగా మూడో సారి అంజన్న ఎమ్మెల్యేగా గెలువబోతున్నాడని అర్థమవుతుందని అన్నారు.

### షాద్‌నగర్‌కు ఐటీ హాబ్....

సభ వేదికపై ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... షాద్‌నగర్ నియోజకవర్గం సిద్దాపూర్ వద్ద 334 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని అక్కడ ఐటీ హాబ్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరడంతో స్పందించిన మంత్రి కేటీఆర్ అంజన్న కోరిక మేరకు ఐటీ హాబ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా షాద్‌నగర్ త్వరలోనే ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. నియోజకవర్గం చుట్టు రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రోరైలు రాబోతుందని ఆయన వెల్లడించారు. గడిచిన 9 సంవత్సరాలల్లో ఈ నియోజకవర్గ వర్గానికి రూ.4669 కోట్ల రూపాయలతో ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశామని ఆయన ప్రజలకు తెలిపారు. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ కావాలో... కాల్చుకు తినే కాంగ్రెస్ కావాలో చివరగా ఒక్కసారి అలోచించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, ఎంపీపీలు రవీందర్‌యాదవ్, ప్రియాంక శివశంకర్‌గౌడ్, ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్లు సర్వర్‌పాష, ఈశ్వర్‌రాజు, సీనియర్ నాయకులు పాతూరి వెంకట్‌రావు, సాధిక్, మహిళ నాయకురాలు రాజ్యలక్ష్మీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్‌లో చేరనున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి

**-ఢిల్లీలో ఖర్గే సమక్షంలో చేరిక**

**- ఎమ్మెల్సీ వెంట ఉద్యమనేత బాలాజీసింగ్, ఎంపీపీలు, సర్పంచులు, ముఖ్య నాయకులు**



టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి (పాతచిత్రం)

**ఆమనగల్లు, అక్టోబర్05, ప్రభాతవార్త:**

కల్వకుర్తి నియోజకవర్గ కీలక నేత, బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి నేడు కాంగ్రెస్‌పార్టీలో చేరనున్నారు. పెద్ద ఎత్తున అనుచరులతో కలిసి విమానంలో ఢిల్లీ వెళుతున్న కసిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో పార్టీ కండువా కప్పుకోనున్నట్లు కసిరెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ నేత ఠాకూర్ బాలాజీసింగ్, బీఆర్ఎస్ పార్టీ ఆమనగల్లు, కడ్తాల ఎంపీపీలు అనితవిజయ్, కమ్లీమోత్య నాయక్‌తో పాటు నియోజకవర్గంలోని అధికార పార్టీలోని పలువురు కీలక నేతలు కసిరెడ్డి వెంట వెళ్ళి కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారు. కల్వకుర్తి అసెంబ్లీ టిక్కెట్టు రెండుసార్లు ఆశించి భంగపడడం, ఈదఫా తిరిగి సిట్టింగ్ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌కే కేటాయించడంతో కసిరెడ్డి నారాయణరెడ్డి తీవ్ర మనస్థాపం చెంది బీఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చేసాడు. 6దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్‌పార్టీపై విశ్వాసంతోనే ఆపార్టీలో చేరుతున్నట్లు కసిరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమానికి కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన 6గ్యారంటీల స్కీమ్‌లు ప్రజాసేవ చేసేందుకు దోహదపడుతాయని ధీమా వ్యక్తం చేశారు. కాగా కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ టిక్కెట్టు కసిరెడ్డి నారాయణరెడ్డికి దాదాపు ఖరారు అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## రేవంత్,పొంగులేటిని కలిసిన మనోహర్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** డీసీసీబీ ఛైర్మెన్ బయ్యని మనోహర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.మంత్రి కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన మనోహర్‌రెడ్డి పరిగి టికెట్ ఆశించిన విషయం తెలిసిందే.రాజీనామా లేఖను సీఎం కేసీఆర్,వరి ్కంగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు గురువారం పంపించారు. జిల్లాలో కేటీ రామారావు పర్యటన రోజే డీసీసీబీ చైర్మెన్ పార్టీకి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.రెండు రోజుల్లో ఆయన ఢిల్లీకి వెళ్ళి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.గురువారం పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,ఖమ్మం నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందు ఉదయం హైద్రాబాద్‌లోని కోకపేట వంద్ద మనోహర్‌రెడ్డి నివాసంలో రేవంత్‌రెడ్డి సోదరుడు తిరరుపతిరెడ్డి,డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి,మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్,డాక్టర్ సంపత్,శ్రీనివాస్‌రెడ్డివ సు జాత తదితరులు వెళ్ళి శుభాకాంక్షలు తెలిపి పార్టీలోకి స్వాగతం పలికారు. బీఆర్ఎస్‌లో నియంతృత్వ వ్యక్తి పాలన సాగుతోందని మనోహర్ వ్యాఖ్యనించారు.



మనోహర్‌రెడ్డికి పుష్పగుచ్చం అందిస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

## విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం -మంత్రి సబితారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, అక్టోబర్ 05 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అల్పాహారాన్ని అందించనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. నేడు(శుక్రవారం) లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఒక పాఠశాలలో శుక్రవారం కార్యక్రమాన్ని మంత్రులు, శాసన సభ్యులు ప్రారంభిస్తారని తెలిపారు. మిగిలిన పాఠశాలల్లో దసరా సెలవులు పూర్తి కాగానే ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని వివరించారు. ఇందుకు సంబంధించి పాఠశాలల్లో మౌళిక వసతులను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకం అమలు తీరును పర్యవేక్షించే బాధ్యతను పట్టణ ప్రాంతాల్లో జిల్లా అదనపు కలెక్టర్లకు అప్పగిస్తున్నామని వెల్లడించారు. విద్యాశాఖ, పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నామని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు డ్రాపవుట్లను తగ్గించి, హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారికి చదువు పట్ల శ్రద్ధ కలిగేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని భావిస్తున్నామని పేరొన్నారు. దీన్ని అమలు చేయడం ద్వారా 27,147 పాఠశాలల్లోని దాదాపు 23లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.672కోట్లు ఖర్చుచేస్తున్నామని వెల్లడించారు.దేశంలోనే ఎక్కడ లేని విదంగా మధ్యాహ్నం భోజన పథకంలో సన్న బియ్యంతో కూడిన భోజనం, వారానికి మూడు గుడ్లను అందజేయడం జరుగుతుందని, సన్న బియ్యం కోసం 187 కోట్లు, గుడ్ల కోసం 120కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా భరిస్తుందన్నారు. దేశంలో మధ్యాహ్న భోజన పథకాన్ని 1 నుంచి 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేస్తుండగా మన రాష్ట్రంలో మాత్రం 9.10 తరగతి విద్యార్థులకు కూడా అందజేస్తున్నామన్నారు. 137కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. విద్యార్థులకు 32కోట్లు వెచ్చించి రాగి జావను అందించడం జరుగుతుందన్నారు అల్పాహార నాణ్యతను పరిశీలించేందుకు ఫుడ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను తనిఖీ చేస్తారని పేర్కొన్నారు.

### మేడిపల్లి పాఠశాలలో ప్రారంభించనున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 5, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకంను ప్రారంభించటానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. శుక్రవారం ఉదయం మేడ్చల్ నియోజకవర్గంలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి మల్లారెడ్డి లాంఛనంగ ప్రారంభించనున్నారు. మిగతా నాలుగు నియోజకవర్గాలు ఉప్పల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లిలో ఆయా ప్రాంతాల స్కూల్స్‌లో ఆయా ప్రాంత ఎమ్మెల్యేలు ప్రారంభించనున్నారు. జిల్లాలో ఉన్న ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకం కింద 509 ఉన్నత పాఠశాలల్లో చదివే 90వేలమంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. విద్యార్థులకు ప్రతి రోజు పాఠశాల సమయానికి ముందుగ ఈ కార్యక్రమం కింద అల్పాహారం అందిస్తారని తెలిపారు. విద్యార్థులలో కావలసిన పోషకహార పధార్థాలను అందజేయటంతో పాటు మానసిక వికాసానికి దోహదపడుతుందని, విద్యాభివృద్ధికి ఉపయోగపడుతుందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో మేడిపల్లి స్కూల్, ఉప్పల్ నియోజకవర్గంలో చిల్కానగర్ స్కూల్, మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో అల్వాల్ స్కూల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బహద్దూర్‌పల్లిస్కూల్, కూకట్‌పల్లి నియోజకవర్గంలో జడ్పీహెచ్ఎస్ కూకట్‌పల్లి స్కూల్‌లో ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలు ప్రారంభించనున్నారు.

## డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల కలను నెరవేర్చిన సిఎం కెసిఆర్

**- మంత్రి సిహెచ్ మల్లారెడ్డి**

**-ఇండ్లు పొందిన వారు అదృష్టవంతులు**

**-మురహరిపల్లిలో.2,376ఇళ్లను ప్రారంభించిన మంత్రి**

**-తూంకుంటలో 1,548ఇళ్లను ప్రారంభించిన నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి**



మేడ్చల్ జిల్లాలోని మురహరివల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, సర్పంచు ధార భాస్కర్, అధికారులు,నాయకులు, తదితరులు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబరు 5, ప్రభాతవార్త**

డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కలను సిఎం కెసిఆర్ నెరవేర్చారని, ఇండ్లు పొందిన వారు అదృష్టవంతులు అని, తెలంగాణ ప్రభుత్వం పేదల స్వంతింటి కలను సాకారం చేసిందని ఇదో చరిత్ర అని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట మండలంలోని మురహరిపల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను 2,376ఇళ్లను రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. ఆయనతో పాటు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కూడ పాల్గొన్నారు. అదే విధంగ శామీర్‌పేట మండలం తూంకుంట ముని్సిపాలిటీ కేంద్రంలో 1,548ఇండ్లను నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డిలు,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనటం, వేరువేరుగా ఈ కార్యక్రమాలు నిర్వహించి పాల్గొని వారు ప్రారంభించారు. అయితే మురహరిపల్లిలో నగరంలోని ముషీరాబాద్,సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల వారికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ఆయా ప్రాంతాల లబ్దిదారులకు పంపిణీ చేశారు. తూంకుంటలో ముషీరాబాద్, అంబర్‌పేట్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల వారికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. లబ్దిదారులకు ఆ ఇండ్ల పట్టా సర్టిఫికెట్లను డబుల్‌బెడ్‌రూమ్‌లు పొందిన వారికి అందజేశారు. అయితే ర్యాండమైజేషన్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి లక్కీడ్రా ద్వారా లబ్దిదారులకు ఇండ్లను అలాట్ చేశారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ ఓ చరిత్ర అని అన్నారు. అభివృద్దితో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలోనే సిఎం నెంబర్‌వన్‌గా కెసిఆర్ నిలిచారన్నారు. అధునాతన సౌకర్యాలతో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేయటం జరిగిందన్నారు. అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ చేయటం జరుగుతుందని, ఎలాంటి రాజకీయాలు, పైరవీలకు తావు లేకుండ లబ్దిదారులకు ర్యాండమైజేషన్ ద్వారా లక్కీడ్రా పద్దతిలో లబ్దిదారులకు ఇండ్లను అలాట్ చేశామన్నారు. ఇండ్ల పంపిణీ ఆలస్యమైనప్పటికీ ఎట్టకేలకు పేదల కల నెరవేరిందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండల పరిధిలో రాజీవ్‌రహదారికి పక్కనే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు జరిగిందని, జీనోమ్‌వ్యాలీ పరిసర ప్రాంతంలో ఉండటం, అభివృద్దిలో, ఉపాధి అవకాశాలు ఉంటాయని లబ్దిదారులు అదృష్టవంతులు అని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు జరిగినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఫార్మాకంపెనీలు ఉండి బంజరాహిల్స్ తరహాలో ప్రశాంత వాతావరణం బాగా ఉంటుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించటం, నగరవాసులకు అలాట్ చేయటం వాటిని ప్రారంభించుకోవటాన్ని స్వాగతిస్తున్నట్లు, సిఎం కెసిఆర్ మంత్రి మల్లారెడ్డి,ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డిలు దన్యవాదాలు తెలియజేశారు.ఆయా గ్రామాల్లో వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, జిల్లా గ్రంధాలయ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, మురహరిపల్లి సర్పంచు ధార భాస్కర్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, మండల తహసీల్దార్ సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు,నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కెటిఆర్



వికారాబాద్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జీ నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న మంత్రి కేటీఆర్

**వికారాబాద్,అక్టోబర్ 05, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో గురువారం పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే.టీ.రామారావు పర్యటించి రూ.173 కోట్లతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమాచార పౌర సంబంధాలు, గనులు భూగర్బ వనరుల శాఖా మంత్రి పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వికారాబాద్ లో రూ.96 కోట్లతో రైల్వే వంతెన నిర్మాణం పనులకు శంకుస్థాపన, రూ.7.20 కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ.1.10 కోట్లతో ప్రభుత్వ గిరిజన భవనమునకు ప్రారంభోత్సవము, కోటి రూపాయల వ్యయంతో ప్రభుత్వ గిరిజన కళాశాల, బాలికల వసతి గృహమునకు శంకుస్థాపన, రూ.1.54 కోట్లతో కేజీబీవీ బాలికల పాఠశాలలో అదనపు తరగతి గదులు,ల్యాబ్ ప్రారంభోత్సవము, రూ. 1.54 ఒట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవం, రూ.48.69 లక్షలతో సఖి సెంటర్ ప్రారంభోత్సవం, రామయ్య గూడ, ఆలంపల్లి వైకుంఠ దామాల నిర్మాణ ప ఎలకు రెండు కోట్లు, మోడ్రన్ ధోబి ఘాట్ నిర్మాణ పనులకు రెండు కోట్లతో, వికారాబాద్ పట్టణంలో పార్కుల సుందరీకరణ, అభివృద్ధి పనులకు 5 కోట్లు, రూ.25 కోట్లతో సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థా పన, రూ.30 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు వరసల రహదారిగా విస్తీ ర్ణం పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, వికారాబాద్, తాండూర్, పరిగి, చేవెళ్ల శాసనసభ్యులు మెతుకు ఆనంద్, రోహిత్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, కాలె యాదయ్య, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ చంద్రకళ, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, వికారాబాద్ ఆర్డీఓ విజయ కుమారి పలు శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా



కీసరలోని మల్లన్న ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి

**కీసర, అక్టోబరు5, ప్రభాతవార్తః**

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన కీసరలోని మల్లన్న ఆలయానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన, సీసీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీసర గ్రామంలో అన్ని ఆలయాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయకపు మాధురి, ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణశర్మ, వార్డు సభ్యులు శీలం లలిత, శమంత ఆంజనేయులు, బొట్టు రమేష్, మండల మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షులు తటాకం భానుశర్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు చినింగణి బాలరాజు, ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ, నాయకులు పరమేష్ యాదవ్, మహేష్, బొడుసు సాయియాదవ్, తుడుం శ్రీనివాస్, ఆరిఫ్, వెంకీ, మధు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

**కీసర, అక్టోబరు5, ప్రభాతవార్తః**

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో మున్సిపల్ సాదారణ నిధులతో శశాంక్ ఎన్‌క్లేవ్‌లో 4.2 లక్షలతో సీసీ రోడ్డు, భవానీ నగర్ కాలనీ, బాలాజీ నగర్ కాలనీలో 27.30 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతతో వేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. వేగంగా పనులు చేపట్టి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమాలకు పెద్దపీట



మామిళ్ల నారాయణ కాలనీలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులుగౌడ్

**కీసర, అక్టోబరు5, ప్రభాతవార్తః**

పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ దేశంలో ఆదర్శ సీఎంగా నిలుస్తున్నారని నాగారం మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులుగౌడ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని మామిళ్ల నారాయణ కాలనీలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అధికారంలో ఉన్న పాలకులు ఏనాడు ప్రజలకు ముఖ్యంగా మహిళల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక మన పండుగలకు ఎంతో ప్రాధాన్యతను సీఎం కేసీఆర్ ఇస్తున్నారని అన్నారు. బతుకమ్మ చీరల పంపిణీ వెనుక గొప్ప ఉద్దేశం ఉందని చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీ చేయాలని సంకల్పించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కౌకుట్ల మమత క్రిష్ణారెడ్డి, కొమిరెల్లి అనాత సుధాకర్‌రెడ్డి, ఆర్‌పిలు రజిత, నవనీత, భాగ్యలక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం



మృతుడి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న మంత్రి

**షాబాద్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**

గత నెల 28న బైక్ అదుపుతప్పి అంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఈగ సురేందర్‌రెడ్డి మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని, కుటుంబ సభ్యులకు రూ.10లక్షల చెక్కును గురువారం వికారాబాద్ పర్యటనలో మంత్రులు కేటీఆర్, పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి పాల్గొని బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈగ సురేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు.

## రాంపల్లిలోని రెడిమిక్స్ కంపెనీలు తొలగించాలి

**-రెడిమిక్స్ కంపెనీ ముందట రాంపల్లి ప్రజల ధర్నా**

**- ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**-రెడిమిక్స్‌ని తొలగించే వరకు ఊరుకునేది లేదు**

**కీసర, అక్టోబరు5, ప్రభాతవార్తః**

ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న కంపెనీలను వెంటనే తొలగించాలని రాంపల్లి నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలోని 3వ వార్డు సాహితీ వసంత కాలనీ ప్రజలు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ గండి అంజయ్యగౌడ్ మాట్లాడుతూ రెడిమిక్స్ కంపెనీల వల్ల చుట్టు ప్రక్కల కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కంపెనీ వెద జులుతున్న పొగ వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెడిమిక్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని గతంలో జిల్లా అదనపు కలెక్టర్‌కి, మున్సిపల్ కమీషనర్‌కి కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. గత కొన్ని రోజుల నుండి రెడిమిక్స్ కంపెనీలతో సమీప ప్రజలు వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నాందున వెంటనే ఇక్కడి నుండి తొలగించాలని లేని యెడల కాలనీల ప్రజలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



రాంపల్లి రెడిమిక్ కంపెనీ ముందు ధర్నా చేస్తున్న మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ గండి అంజయ్యగౌడ్

# ఎంసిపల్లిలో ఎఫ్ఎస్‌సిఎస్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన

**-ప్రాధమిక ఆరోగ్యకేంద్రం నూతన భవనంకు ప్రారంభోత్సవం**

**-రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి**

**శామీర్‌పేట, అక్టోబరు 5, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లిలో రైతుసేవా సహకార సంఘం (శామీర్‌పేట) కార్యాలయ, షాపింగ్‌కాంప్లెక్స్ భవనం నిర్మాణంకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. గురువారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ఆ సంఘం స్థలంలో నాబార్డు నిధులు సుమారు 98లక్షల రూపాయలతో శామీర్‌పేట సొసైటీ ఆధ్వర్యంలో మూడుచింతలపల్లిలో ప్రత్యేకంగ సంఘం సొసైటీ భవన నిర్మాణంకు మంత్రి భూమి పూజ చేశారు. అదే విధంగ మూడుచింతలపల్లిలో స్వర్గీయ కామిడి వీరారెడ్డి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్యకేంద్రం నూతన భవనాన్ని మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. నాగిశెట్టిపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించారు. అదే విధంగ శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లో శామీర్‌పేట సొసైటీ పరిధిలోని అలియాబాద్ బ్రాంచ్‌ను మంత్రి మల్లారెడ్డి పాల్గొని ప్రారంభించారు. డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం సౌకర్యాలు కల్పించటానికి మంత్రి మల్లారెడ్డి పాల్గొని శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగ ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో కార్యాలయాలు, ఎరువులు, మందులు, అందుబాటులో ఉండటానికి మూడుచింతలపల్లిలో నాబార్డు నిధులు 98లక్షలతో నూతన భవనాన్ని నిర్మించుకోవటం జరుగుతుందన్నారు. రైతులకు రుణాలు, ఎరువులు, మందులు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణాలు, బ్రాంచ్‌ల ఏర్పాటు జరగటం అభినందనీయమన్నారు. అలియాబాద్‌లో రైతులకు అందుబాటులో సొసైటీ బ్రాంచ్ ఏర్పాటు చేసుకుని ఎరువులు అందుబాటులో పెడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మూడుచింతలపల్లిలో ఆరోగ్యకేంద్రంకు పక్కా భవనాన్ని నిర్మించుకుని మెరుగైన ఆరోగ్యసేవలు అందించటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదే విధంగ ఎంసిపల్లిలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను మంత్రి అందించటం జరిగింది. నియోజకవర్గంలో ఇప్పటి వరకు మూడు వేల మందికి గృహలక్ష్మి లబ్ధి కింద మంజూరు చేశామన్నారు. 1100మందికి దళితబంధు అందించామన్నారు. 500మందికి బిసి బంధు ఇచ్చామన్నారు. సుమారు 350కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరటం జరిగిందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కూడ పంపిణీ జరుగుతుందని, స్థానికులకు 10శాతం ఇవ్వనున్నట్లు మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సొసైటీ చైర్మర్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంసిపల్లి ఎంపిపి వి.హారికమురళీగౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ వంగ పెంటారెడ్డి, సర్పంచులు జి.కుమార్‌యాదవ్, జామ్ రవి, ఎంపిటిసి నాగరాజు, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, పలువురు డైరెక్టర్లు, సిఇఓ నర్సింలు, సర్పంచులు కృపాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్.అంజనేయులు, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పార్టీల అధ్యక్షులు వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్, అనిల్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్, పలువురు నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత మండల బిఆర్ఎస్ నాయకులు ఎం.లాలయ్య పుట్టిన రోజు సందర్భంగ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో కేక్‌ను కట్ చేసి మంత్రి, నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



అలియాబాద్‌లో సొసైటీ బ్రాంచ్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న సొసైటీ చైర్మన్, జడ్పీటిసి, సర్పంచు, మండల రైతు అధ్యక్షులు, తదితరులు

## అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే: మంత్రి మల్లారెడ్డి



పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీలో నిర్మించిన దుకాణ సముదాయాన్ని శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప కాలనీలో గురువారం మంత్రి మల్లారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని రాజీవ్ గృహకల్ప కాలనీలో దాదాపు 50 లక్షల నిధులతో నిర్మించిన దుకాణ సముదాయన్ని ప్రారంభోత్సవం చేశారు. దాదాపు ఐదు లక్షల ఖర్చుతో నిర్మించనున్న భూగర్భడ్రైనేజి నిర్మాణ పనులకు మంత్రి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. పోచారం మున్సిపల్‌కు మంజూరైన బతుకమ్మ చీరలను మంత్రి రాజీవ్ గృహకల్ప కాలనీలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. మున్సిపల్‌కు 3 వేల 330 బతుకమ్మ చీరలు మంజూరు కాగా, రాజీవ్ గృహకల్ప కాలనీవాసులకు 980 మందికి బతుకమ్మ చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలు 30 మందికి కుట్టు మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి, కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, బి. హీమ, మెట్టుబ బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, ఆకిటి శైలజ, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు సామల బుచ్చిరెడ్డి, అబ్బవతి నర్సింహ, కేఎం. రెడ్డి, జితేందర్‌నాయక్, చక్రపాణి, గణేశ్, కొమ్ము ల ప్రశాంత్, పద్మనాభం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**-రూ.10 వేలకోట్లతో లక్ష 2బిహెచ్‌కెఇళ్ల నిర్మాణం : తలసాని -సీపీఐ, సీపీఎం నిరసన..నాయకుల అరెస్ట్**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** దేశంలోనే ఎక్కడ లేనివిధంగా అన్ని సౌకర్యాలతో పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో గురువారం ఆయన డబుల్‌బెడ్‌రూమ్ డిగ్నిటీ హౌసింగ్‌కాలనీ ఇళ్ల సముదాయానికి ప్రారంభోత్సవం చేశారు. కొర్రెముల రెవెన్యూ పరిధిలోని వెంకటాపూర్ సర్వేనంబర్ 174లోని ఆరు ఎకరాల ప్రభుత్వభూమిలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో రూ.68 కోట్లతో 800 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించారు. ఈసందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు 720 ఇళ్లు కేటాయించగా స్థానిక కోటా కింద 10 శాతం 80 ఇళ్లు స్థానిక పేదలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుందని నగరంలో ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించగా ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో శివారు మండలాల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాల నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో మంత్రి మట్లాడుతుండగా సీపీఎం మండల కార్యదర్శి సబిత, నాగమణి, అలివేల, సునితలు స్థానిక పేదలకు 50 శాతం ఇళ్లు కేటాయించాలని వినతిపత్ర ం అందజేయడానికి వచ్చి నినాదాలు చేయడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రతి పేదోడి సొంతింటి కళను నిజం చేసి అన్ని సౌకర్యాలతో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చామని, ఇళ్ల కేటాయింపు విషయంలో సీపీఐ, సీపీఎం నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ కార్యక్రమానికి ఆటంకం కల్గించేలా ప్రయత్నించడం సరికాదన్నారు. కార్యక్రమానికి ప్రోటాకాల్ ప్రకారం వస్తున్న ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి అడ్డుకొని మంత్రి కార్యక్రమం సభావేధిక వద్దకు రాకుండా తిరిగి పంపించి వేశారు. తనను ఎంపిపిగా ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసులు అడ్డుకోవడం కేసీఆర్ రాచరిక పాలనకు నిదర్శనమని ఎంపిపి పేర్కొన్నారు. స్థానికులకు 40 శాతం ఇళ్లు కేటాయించాలని సీపీఐ నాయకులు జయచంద్ర, ఈశ్వర్‌లు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేయగా డీసీఎంలో వారిని పీఎస్‌కు తరలించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ తహశీల్దార్ జి.కృష్ణ, ఎంపిడిఓ వై.అరుణ, సర్పంచ్ నిరుడి గీతా శ్రీనివాస్, ఎంపిటిసి నిరుడి రామారావు, నిర్మాణ స ంస్థ సీఈ సురేశ్‌కుమార్, ఈఈ వెంకట్‌రాంరెడ్డి, డీఈ సిద్దార్థ, ఆర్‌అండ్‌బి డీఈ రవీందర్, ఎంపిఓ నందకిషోర్, ఆర్ఐ అలేఖ్య, జిహెచ్ఎంసీ ఉప్పల్, క్రషా సర్కిల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



వెంకటాపూర్‌లో లబ్ధిదారుకు డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కేటాయింపు పత్రం అందజేస్తున్న రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మం త్రి శ్రీనివాస్‌యాదవ్

## మున్సిపల్‌లో ప్రజలకు అన్ని సౌకర్యాల కల్పనకు కృషి: మంత్రి

**-మార్కెట్ నిర్మాణానికి రూ.4.50 కోట్లు మంజూరు**



ఘట్‌కేసర్ కొండాపూర్‌లో వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

పట్టణ ంలో పెరుగుతున్న జనాభా సంఖ్యకు అనుగుణంగా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు కేటాయిస్తున్నా మని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ సంస్కృతి కళాశాల వెనుక ప్రభుత్వభూమి సర్వేనంబర్ 229లో గురువారం ఆయన రూ.4.50 కోట్లతో చేపట్టనున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయ భవనాల నిర్మాణాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరెలను ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. పట్టణ ప్రజలకు సౌకర్యార్థం రూ.4.50 కోట్లతో సువిశాలమైన ప్రాంగణంలో సమీకృత కూరగాయలు, పండ్లు, మాంసం విక్రయశాలల మార్కెట్ నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. సంస్కృతి కళాశాల విద్యార్థులు మంత్రికి పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ స ంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌అలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వె ంకట్‌రెడ్డి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్ సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ, ఏఈ నరేశ్‌కుమార్, సహకార సంఘం డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసీలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు చందుపట్ల అశ్విని, సిబ్బంది పాల్గొన్నారు.

## మాల్‌లో ఉచిత వైద్య శిబిరం





వైద్య శిబిరంలో వృద్ధులకు చేతి కర్రలను అందజేస్తున్న సర్పంచ్ కవిత శేఖర్‌గౌడ్

**యాచారం, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో సర్పంచ్ కవిత శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కామినేని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంతో మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించి వారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం 70 మంది వికలాంగులు, వృద్దులకు చేతి కర్రలు అందజేశారు. 70 మంది విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లను ఆర్టీసి డిపో -1 మేనేజర్ శ్రీరాములు ఆధ ్వర్యంలో అందజేశారు. ఈ వైద్య శిబిరానికి సర్వ్ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్‌గౌడ్ సహకారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసి, వార్డు సభ్యులు, గ్రామపంచాయితీ కార్యదర్శి, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాంకేతిక క్లబ్‌తో విద్యార్థులకు వినూత్న జ్ఞానం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం అనురాగ్ విశ్వవిద్యాలయంలో డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లబ్ (డిమాక్)ను ప్రారంభోత్సవం చేశారు. ఏయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ డిజిటల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కింద (సిఆర్‌డిఎం) డిమాక్‌ను ఏర్పాటు చేశారు. అడ్రాయిటెక్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ డిజిటనల్ మాన్యుఫ్యాక్చరింగ్ జనరల్ మేనేజర్ వినాయక్ భండార్కర్ ముఖ్యఅతిధిగా విచ్చేసి డిమాక్‌ను ప్రారంభించారు. భవిష్యత్తుకు మార్గం డిజిటల్ పరివర్తన ప్రయాణం ప్రారంభించండి అనే సందేశాన్ని ఆయన అందించారు. టెక్నికల్ క్లబ్ ద్వారా విద్యార్థులకు వినూత్న జ్ఞానాన్ని అందించడం, డిజిటల్ తయారీ రంగంలో జాతీయ స్థాయి సాంకేతిక వర్క్‌షాప్‌లు, సెమినార్లు, గెస్ట్ లెక్చర్‌లను నిర్వహించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. 125 మంది విద్యార్థులు డిమాక్‌క్లబ్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు. ఈసందర్భంగా డీన్లు వి.విజయ్‌కుమార్, కె.శ్రీనివాస్‌చలపతి, సిఆర్‌డిఎం కోఆర్డినేటర్ ఎన్.మధన్‌మోహన్‌రెడ్డిలు పాల్గొని డిజిటల్ తయారీ ప్రాముఖ్యత, భవిష్యత్తు అవకాశాలపై విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిమాక్ క్లబ్ కోఆర్డినేటర్ ఎస్.జుష్‌కుమార్, సహాయ ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల ధర్నా



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 5, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ధర్నా చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సమ్మెలో పాల్గొంటూ ధర్నాలో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు భైఠాయించి శాంతియుతంగ నిరసనలు తెలిపారు. ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్ వారు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జిల్లాలోని డిపిఎం, మండల పంచాయతీ ఆపరేటర్లు, గ్రామపంచాయతీ ఆపరేటర్లు కలెక్టరేట్ వద్ద సమ్మెలో భాగంగ ధర్నా చేయటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ వింగ్ వారు శాంతియుతంగ సమ్మెను నిర్వహిస్తూ నిరసనలు తెలుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనిలో డిపిఎం ఆరిఫ్, డిపిఓ కార్యాలయం ఆపరేటర్ నరేశ్, ఈపంచాయతీ ఆపరేటర్ రాము, నాగరాజు, అభిలాష్‌రెడ్డి, ప్రేమ్, ధశరథ, పారిజాత, అరుణ, అపర్ణ, సునీత, శారద, చందు ప్రియ, శ్రీకాంత్, ఆనంద్‌రెడ్డి, సురేశ్, ప్రవీణ్, నాగరాజు, విజయ్, భరత్, శ్రావన్, సంతోష్, నరేందర్, అనిల్‌కుమార్, తేజస్విని, మౌనిక, రేణుక, మంజుల, గ్రామస్థాయి పంచాయతీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు.

**తాండూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల చేతిలోనే దేశ భవిత ఆధారపడి ఉందని, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని తాండూరు మండల ఎంపిపి అనితాగౌడ్ అన్నారు. గురువారం తాండూరులోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల ఎంపిపి అనితాగౌడ్, జెడ్పిటిసి గౌడి మంజుల, వైస్ ఎంపీపీ స్వరూపరాణి, మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండలంలోని వివిద పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడికను నేర్పించి ఉన్నతంగా ఎదిగేందకు ఉపాధాయులు ఎంతగానో కృషి చేస్తారని కొనియాడారు. అనంతరం సమాజశ్రేయస్సుకు కృషి చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిద పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీలో చేరిన బషీరాబాద్ మండల నాయకులు



బీఎస్పీ పార్టీలో చేరిన నాయకులు.

**తాండూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం ఇందర్‌చెడ్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఎంపీటీసీ అభ్యర్థి గండ్ల రాజేంద్రప్రసాద్ బహుజన సమాజ్ పార్టీలో చేరారు. గురువారం తాండూరులోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ దొరశెట్టి సత్యమూర్తి సమక్షంలో బీఎస్పీలో చేరారు. బహుజనుల సంక్షేమం కోసం కృషి చేస్తూ.. బహుజన ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపాలని పోరాడుతున్న బహుజన నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్ నేతృత్వంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ తాండూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీవన్జీ జగదీశ్వర్, పెద్దెముల్ మండల అధ్యక్షులు రమేష్, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాతాశిశు సంరక్షణకు అన్ని సదుపాయాలు: మంత్రి

**-శిశుసంరక్షణ కేంద్రం ప్రారంభం**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో మతాశిశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం తగిన సౌకర్యాలు కల్పిస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో గురువారం ఆయన నవజాతశిశువు సంరక్షణ కేంద్రాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.కోట్యానాయక్, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) కింద రూ.35 లక్షలతో ఏర్పాటు చేసిన శిశు సంరక్షణ వార్డును ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈవార్డులో 8 మంది నవజాత శిశువులకు అత్యవసర వైద్యం అందించడానికి అవసరమైన వైద్య పరికరాలు కల్పించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారని తెలిపారు. అంతకుమందు ఘట్‌కేసర్ మున్సిపల్ నుంచి రూ.43 లక్షలతో కొనుగోలు చేసిన జేసీబీ వాహానాన్ని మంత్రి మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌అలీ, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు.

## విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది

శామిర్‌పేట అక్టోబర్5, ప్రభాతవార్త : విప్రో కేర్స్ సహకారంతో సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ఏడవ ఎడిషన్‌ను ప్రారంభించామని విప్రోత కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ ప్రకటించింది. ఇది 12వ తరగతి, తత్సమాన విద్య అనంతరం ఉన్నత విద్యాభ్యాసం చేయాలని కోరుకునే వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థినులు ఈ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ అనేది విద్యతో వచ్చే మార్పు శక్తికి అలాగే , వ్యక్తులు, కుటుంబాలు మరియు సంఘాలపై అది చూపే సానుకూల ప్రభావాలకు నిదర్శనం ఇది పరిధిని, ప్రభావాన్ని విస్తరిస్తూనే మరింత మందికి అందుబాటులోకి వస్తూ, సమానమైన సమాజం వైపు మర్గాన్ని బలోపేతం చేస్తుంది.

## ఆర్‌కె శివాజీ వినాయకుని లడ్డూ రూ.3.45 లక్షలు

**-ఘనంగా ఊరేగింపు, నిమజ్జనం**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆర్‌కె శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకున్ని ఊరేగింపు, నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిత్యపూజలందుకున్న గణనాధున్ని చేతిలోని లడ్డూను వేలం వేయగా 3.45 లక్షలు పలికింది. నాగోల్‌కు చెందిన ఎల్‌బిసీ గ్రూపు ఆఫ్ ఇన్‌ఫ్రా సంస్థ ప్రతినిధి స్వామి లడ్డూను దక్కించుకున్నారు. సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించగా ఆయనను నిర్వహకులు సన్మానించారు. ఈసందర్భంగా భారీ లడ్డూను ఆయన చేతుల మీదుగా వేలంలో దక్కించుకున్న ప్రతినిధికి అందజేశారు. లక్కీడ్రాలో మొదటి బహుమతి కూపన్‌ను తీసి విజేతకు బహుమతిని అందజేశారు. భారీ లైట్ల సెట్టింగులు, ఆట పాట, కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, యువకుల నృత్యాల మధ్య గణనాధున్ని అంగరంగవైభవంగా ఊరేగించి చెరువులో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపిపిలు బండారి దాసుగౌడ్, బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు అంజనేయులు, నరేశ్‌యాదవ్, వసంత, నర్సింగ్‌రావు, పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మాజీలు, నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నిబద్ధతతో సేవలను అందిస్తాం : రాజీవ్

శంషాబాద్ అక్టోబర్5, ప్రభాతవార్త : ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తన అత్యాధునిక సర్వీసు కేంద్రాన్ని తెలంగాణలోని పాల్వంచలో ప్రారంభించింది. ఆరు రాష్ట్రలతో పాటు తెలంగాణలో విస్తరించి 105 సర్వీస్ టచ్ పాయింట్ల విస్తృతమైన నెట్‌వర్క్‌తో అశోక్ లేలాండ్ సంస్థకు సంబంధించి సేవలను అందించడంలో తన నిబద్ధతను కొనసాగిస్తోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజీవ్ సంఘ్వీ మాట్లాడుతూ...నూతన అత్యాధునిక అశోక్ లేలాండ్ సర్వీసు కేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



ఆమనగల్లులో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

**ఆమనగల్లు, అక్టోబర్05, ప్రభాతవార్త:**
టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలను సక్రమంగా నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరటి భరత్ ఆరోపించారు. ప్రభుత్వ నిర్వాహకంతో నిరుద్యోగులు తీవ్రమైన మనోవేధనకు గురౌతున్నారని ఆయన విమర్శించారు. టీఎస్‌పీఎస్‌సీ పరీక్షల రద్దుకు బాధ్యత వహించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎస్‌పిఎస్‌సీ వైఫల్యాన్ని ఎండగడుతూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్ చౌరస్తాలో ఆంధోళన చేపట్టిన ఏబివిపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో నరేష్‌గౌడ్, కొత్ర సురేష్, మొక్తాల సాయి, తరుణ్‌నాయక్, మల్లేశ్, సుమన్ నాయక్, రాములు, సాయి, శివముదిరాజ్, బుద్రునాయక్, సునీల్ నాయక్ తదితరులు ఉన్నారు.

### కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సన్మానం

**తలకొండపల్లి అక్టోబర్5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను ఆ గ్రామ సర్పంచ్ శ్రీశైలం తన అనుచరులతో కలిసి వారి ఇళ్ల దగ్గరికి వెళ్లి సన్మానించారు.వారి తల్లిదండ్రుల కష్టాన్ని వమ్ము చేయకుండా కష్టపడి ఉద్యోగాలు సాధించిన వారిని అభినందించారు.తమ గ్రామం నుండి ఒకేసారి పదిమందికి ఉద్యోగాలు రావడం పట్ల సర్పంచ్ ఆనందం వ్యక్తం చేశారు.కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు ఇక్కడితోనే ఆగిపోకుండా ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రామస్వామి,సత్యం ,భిక్షపతి ,శంకర్,శ్రీను,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తలకొండపల్లి అక్టోబర్5,ప్రభాతవార్త :** 1978-79 డిగ్రీ పూర్వ విద్యార్థులు గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.... 45 సంవత్సరాల తర్వాత మళ్లీ అందరం కలుసుకొని తమ సాధక బాధకాలు చెప్పుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనాటి జ్ఞాకాలను గుర్తు చేసుకుంటు సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మూర్తి,రఘునాథ్ రెడ్డి,సందీప్ రెడ్డి,వరప్రసాద్,వెంకటేశ్వర్లు,రాములు గౌడ్,మురళీ కృష్ణ,దామోదర్ రెడ్డి,వెంకటేశ్వర్లు,సుదర్శన్,గోపాల్,జగదీష్ కుమార్, ఏక్బాల్, ధర్మారెడ్డి,చర్ల చెన్నారెడ్డి,రహీం,వెంకట్ రెడ్డి,అశోక్,సూరయ్య, ఎంపిటిసి మల్లెకిడి అంబాజీ,ఉప సర్పంచ్ అజీజ్,నాయకులు చర్ల వెంకటరెడ్డి,అశోక్ బాబు,నర్సింలు,వెంకట రెడ్డి,రవీందర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి అక్టోబర్5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన చాకలి రాములమ్మ ఇటీవల మృతి చెందారు.గురువారం బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి సర్పంచ్ ధరణి శివశంకర్ రెడ్డి 2వేల రూపాయలు,దరువుల శంకర్ ఒక వెయ్యి రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనారోగ్యానికి గురై రాములమ్మ మృతి చెందాడం కుటుంబానికి తీరని లోటని అన్నారు.వారి వెంట గ్రామ కమిటీ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఉన్నారు.

## షాద్‌నగర్ తరలిన బీఆర్ఎస్ నాయకులు



షాద్‌నగర్ తరలి వెల్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 05,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల నుంచి గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో షాద్‌నగర్ తరలి వెల్లారు. షాద్‌నగర్‌లో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి వెల్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్‌తో పాటు మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

### మొండిగౌరెల్లిలో గ్రామపంచాయతీ రికార్డులు ఎంపీడీవో తనిఖీ



గ్రామపంచాయితీలో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి

**యాచారం, అక్టోబర్ 5 ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామపంచాయితీ కార్యాలయాన్ని గురువారం ఎంపీడీవో విజయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామపంచాయితీ రికార్డులను, పల్లె ప్రగతి అభివృద్ధి పనులను పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని, పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకంలో అశ్రద్ద వహిస్తే చర్యలు తప్పవన్నారు. కాంట్రాక్టర్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.

### గడ్డమల్లయ్యగూడ నుండి 13 మంది కానిస్టేబుళ్లు ఎంపిక

**యాచారం, అక్టోబర్ 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు బుధవారం విడుదల చేసిన కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో యాచారం మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామానికి చెందిన 13 మంది అభ్యర్థులు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. గతంలో కూడా గ్రామం నుండి ఎంతో మంది ఎస్‌ఐలుగా ఎంపికయ్యారు. అదే విధంగా ఎంబిబిఎస్ సీట్లు సాధించి గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దారు. గ్రామం నుండి 13 మంది కానిస్టే బుల్లుగా ఎంపిక కావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పలువురు ప్రముఖులు కానిస్టే బుళ్లుగా ఎంపికైన అభ్యర్థులను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి, తల్లి దండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

# గులాబీ హంగులతో కళకళాడిన కొత్తూర్ పురపాలిక

**కొత్తూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**
కొత్తూర్ మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ భవనం పాటు డబుల్ బెడ్‌రూమ్‌లను ఐటి, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు గురువారం ప్రారంభించారు. కొత్తూర్ మున్సిపాలిటీకి దాదాపు రూ.5కోట్లతో అన్ని హంగులతో నిర్మించిన మున్సిపాలిటీ భవనాన్ని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. నూతన భవనాన్ని పరిశీలించిన మంత్రి కేటీఆర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఆమె చాంబర్‌లోని కుర్చీపై కూర్చో బెట్టి ఆశీర్వదించారు. మంత్రి కేటీఆర్ రాకతో కొత్తూర్ మున్సిపాలిటీ గులాభీ మయంగా మారిపోయింది. ఎక్కడ చూసిన పెద్దపెద్ద ఫ్లెక్సీలు గులాబీ జెండాలతో కళ సంతరించుకుంది. కొత్తూర్ నుంచి మంత్రి కేటీఆర్ ఆయన కాన్వాయ్‌పై షాద్‌నగర్‌లో జరిగే బహిరంగ సభకు బయలుదేరి వెళ్లిపోయారు. మంత్రి కేటీఆర్ ప్రారంభోత్సవ కార్యక్రమం, బహిరంగ సభకు కొత్తూర్ మున్సిపల్, మండలం నుంచి వందలాదిమంది కార్యకర్తలు బైక్ ర్యాలీగా బయలుదేరి షాద్‌నగర్‌లో జరిగే మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు తరలివెళ్లారు. కొత్తూర్ సీఐ శంకర్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు అడుగడుగునా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జడ్పీచైర్మెన్ తీగల అనితారెడ్డి, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతసత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, తహాసీల్దార్ జానకి, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, మాజీ ఎంపీపీ జాండగుడం గోపాల్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభలి ంగంనాయక్, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలీ రవీందర్, కౌన్సిలర్లు డోలీ రవీందర్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, చింతకింది చంద్రకళ రాజేందర్‌గౌడ్, హేమముదిరాజ్, జయమ్మజనార్దన్‌చారి, బ్యాగరి ప్రసన్నల తయాదయ్య, బీఆర్ఎస్ కొత్తూర్ మున్సిపల్ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత, కొత్తూర్ మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ఏనుగు జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బీఆర్ఎస్ పార్టీ దేశాల జైపాల్, దేశాల బీమయ్య, నందిగామ సుధాకర్, రాజేందర్‌రెడ్డి,సర్పంచులు, ఎంపీటీసీ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



చైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రులు

## సీడి తండాలో మంత్రికి ఘన స్వాగతం

### -మంగళహారితి ఇచ్చి ఆహ్వానించిన గిరిజన మహిళలు



చాకలిధని గుట్ట తండాలో హెలిప్యాడ్ దిగగానే మంగళహారుతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు

**నందిగామ అక్టోబర్5,ప్రభాతవార్త :**
నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండాలో సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయతి భవనాన్ని ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర ఐటి పరిశ్రమలు,పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావుకు గిరిజన మహిళలు,గిరిపుత్రులు పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు.సంక్షేమ పథకాల స్పూర్తిప్రధాత సిఎం కెసిఆర్ తనయుడు యంగ్ డైనమిక్ లీడర్ కెటిఆర్ ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో చాకలిధని గుట్ట చెరుకోగానే ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిట్టు నాయక్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ విస్లావత్ రాణి,మాజీ రంగాపూర్ ఉప సర్పంచ్,ప్రస్తుత సర్పంచ్ రాజు నాయక్ సతీమణి జెట్టావత్ లలిత మంత్రికి మంగళహారతులు ఇచ్చి వీజయతిలకం దిద్ది స్వాగతించారు.మా తండాలో మా రాజ్యం ఇచ్చి వెనకబడిన గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించినందుకు నందిగామ మండలంలోని నలుమూలల నుండి వచ్చిన గిరిజన మహిళలు గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి హెలిప్యాడ్ నుండి నూతన గ్రామపంచాయతీ వరకు దారిపోడువునా గిరిజన మహిళలు పూల బుట్టలు చెతభూని అభిమాన నేతపై పూల వర్షం కురిపిస్తూ స్వాగతించడం చరిత్రలో సువర్ణాధ్యాయంగా మిగిలిపోయతుండడంలో ఎంతమాత్రం అతిశ యోక్తి లేదు.మంత్రులు ఆనంద పరవశులై రెండు చేతులు జోడించి అభివాదం చేస్తూ గిరిజన మహిళలకు శిరస్సు వంచి నమస్కరించారు.జై తెలంగాణ,జై కెసిఆర్,జై కెటిఆర్ అంటూ బిఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు,హర్షాద్వానాల మధ్య స్వాగతించారు.

# అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

**యాచారం, అక్టోబర్ 5 ప్రభాతవార్త**
అ క్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, అర చేతిని అడ్డుగా పెట్టి సూ ర్య కాంతిని అపలేరని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజ య్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా వర్కర్ల 11వ రోజు నిరవధిక సమ్మె సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయం సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి. బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందునాయక్, కందుకూరు మండల సిపిఎం కార్యదర్శి శ్రీనివాస్‌లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆయన అన్నారు. ఆశా వర్కర్లు, మద్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భ ద్రత కల్పించాలని, మద్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు తదితర సమస్యల కోసం గత 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం, మంత్రులు కెటిఆర్, సబితా ఇంద్రారెడ్డి పట్టించుకోకుండా రావిర్యాలలో ప్రభుత్వ మిల్క్ డెయిరీ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సందర్భంగా కార్మిక నాయకులు గురువారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో బంధించడం సిగ్గుచేటన్నారు. నిరంతరం కార్మికుల కోసం పనిచేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎందుకు కార్మికుల సమస్యలు పరిష్కరించలేకపోతున్నారని ప్రశ్నించారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచాలని ప్రయత్నం చేసిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయన్నారు. నియంతృత్వ పాలనను ఆపకపోతే తెలంగాణ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ఈ సందర్భం గా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ అరెస్టు చేసిన ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్, పి. బ్రహ్మయ్య, చందునాయక్‌లను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



పోలీసులు అరెస్టు చేసిన ప్రజా సంఘాల నాయకులు

## డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ప్రారంభం సందర్భంగా బిజెపి,కాంగ్రెస్ నాయకుల అరెస్టులు



తూంకుంటలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అడ్డుకోవటానికి వెళ్తున్న బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్‌ను, మరో కాంగ్రెస్ నాయకున్ని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్న దృశ్యం



శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ముందస్తుగ అరెస్ట్ అయిన కాంగ్రెస్, బిజెపి నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 5, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ సందర్భంగ శామీర్‌పేట ఉమ్మడి మండలంలో కాంగ్రెస్, బిజెపి నాయకులను ముందస్తుగానే పోలీసులు అరెస్ట్‌లు చేయటం, మరి కొందరు అడ్డుకునే ప్రయత్నానికి దిగటంతో పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. గురువారం శామీర్‌పేట మండల పరిధిలో తూంకుంటలో, మురహరిపల్లిలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ ఉన్నందున కొందరిని ముందస్తుగా అరెస్ట్ చేయగా, మరి కొందరు తూంకుంటలో బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్ అడ్డుకునే ప్రయత్నానికి దిగటంతో పోలీసులు స్పందించి అదుపులోకి తీసుకుని పిఎస్‌కు తరలించి అరెస్ట్ చేశారు. అయితే స్థానికులకు ఇవ్వకుండా నగరవాసులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తున్నారని ఇదీ ఎంత వరకు సబబు అని, మంత్రి మల్లారెడ్డి ఏమి చేస్తున్నారని, ప్రజలు గుణపాఠం చెబుతారని రాష్ట్ర బిజెవైఎం అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్ విమర్శించారు. మా ప్రాంత భూములు తీసుకుని స్థానికులకు ఇవ్వకుండ నగరవాసులకు పంపిణీ చేస్తారా అంటూ విమర్శించారు. తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డిని, ఆ మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డిని, కాంగ్రెస్ జిల్లా నాయకులు, ఉమ్మడి మండల మాజీ జడ్పీటిసి పి.బాలేశ్‌లను పేట్‌బషీరాబాద్ పోలీసులు ముందస్తుగానే అరెస్ట్ చేశారు. అదే విధంగ శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్‌ను, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్‌ను, మండల సీనియర్ నాయకులు ఎం.మహేందర్ యాదవ్‌ను, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలు యాదవ్‌ను, బిజెవైఎం జిల్లా నాయకులు బి.శివను, ఎ.రమేశ్‌ను, మరి కొందరిని శామీర్‌పేట పోలీసులు ముందస్తుగానే అరెస్ట్ చేశారు.

## పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న సిఎం కెసిఆర్



నాగారం మున్సిపాలిటీ పరధిలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,అక్టోబరు5,ప్రభాతవార్తః**
పేదల సంక్షేమమే ద్యేయంగా పని చేస్తూ సీఎం కేసీఆర్ దేశంలో ఆదర్శంగా నిలుస్తున్నారని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులోని ఎస్సీ కాలనీలో,రాంపల్లి వార్డు కార్యాలయంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బతుకమ్మ చీరలను పంపిణీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులను గౌరవించుకోవడం సంతోషకరమన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక మన పండుగలకు ఎంతో ప్రాదాన్యతను సీఎం కేసీఆర్ తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

### గణపతిని భక్తి శ్రద్ధలతో పూజించాలి

**కీసర,అక్టోబరు5,ప్రభాతవార్తః** గణపతిని అత్యంత భక్తి శ్రద్దలతో పూజించాలని గోదుమకుంట ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్ కుమార్ అన్నారు.గోదుమకుంట గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనంలో అదే గ్రామానికి చెందిన మంచాల ప్రశాంత్ కుమార్ లడ్డూను వేలం పాటలో 2 లక్షల 16 వేల 500 రూపాయలకు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచాల అనిత శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి మంచాల పెంటయ్య,మాజీ సర్పంచ్ రాజలింగం,నాయకులు మంచాల రవీందర్,బంటు శ్రీనివాస్,బంటు మహేష్,పంపర వెంకటేష్,పంపర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



శిల్పనగర్ కాలనీలో 60 ఫీట్ల రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,అక్టోబరు5,ప్రభాతవార్తః**
నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం మున్సిపాలిటీ పరిధిలోని శిల్ప నగర్ కాలనీలో 60 ఫీట్ల రోడ్డుకు సెంట మార్టిన్ స్కూల్ యాజమాన్యం 10 లక్షలు,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తన సొంత నిధులు 10 లక్షలతో రోడ్డు వేయడానికి శంకుస్థాపన చేశారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీని మంత్రి మల్లారెడ్డి సహకారంతో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.మేడ్చల్ జిల్లాలోనే నాగారం మున్సిపాలిటీని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్, కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణ

**శంకర్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి బస్టాండ్‌లో బస్సు ఎక్కుతుండగా బుడిగే అనుసుజ (65) అనే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ కేసుకు సంబంధించి శంకర్‌పల్లి డిటెక్టివ్ సిఐ నాగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చేవెళ్ల మండలం ఇబ్రహీంపల్లికి చెందిన అనుసుజ గురువారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి శంకర్‌పల్లి బస్టాండులో బస్సు ఎక్కుతుండగా రద్దీగా ఉండడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బస్సు ఎక్కిన తర్వాత తన తులం బరువైన గొలుసును దొంగిలించారని గమనించి వెంటనే తమకు ఫిర్యాదు చేశారని సిఐ తెలిపారు. బాధితురాలు బుడిగే అనుసుజ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిటెక్టివ్ సిఐ నాగరాజు తెలిపారు.

## మంత్రి రామన్నతో సర్పంచ్ వెంకన్న మంతనాలు

### -ఆసక్తికరంగా మారిన ఇరువురి మధ్య చర్చ



మంత్రి కేటిఆర్‌తో ముచ్చటిస్తున్న నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

**నందిగామ అక్టోబర్5,ప్రభాతవార్త :**
నందిగామ మండలం చాకలిధని గుట్ట తండా నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి కల్వకుంట్ల రామరావును కలిసేందుకు ,పూలబోకే ఇచ్చేందుకు నలుమూలల నుండి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అగ్రశ్రేణి నేతలు పోటీ పడ్డారు.కార్యక్రమంలో భాగంగా కాసేపు విశ్రాంతి దొరికిన మంత్రిని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి కలిసి కాసేపు ముచ్చటించారు.సార్ మా ఊరికి రండి...అని ఆహ్వానించే సంకేతాలు వచ్చేలా ఇరువురి మధ్య మంతనాలు జరిగాయి.ఇదిలా ఉంటే ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్ సైతం మంత్రితో గుస గుసలాడటం బీఆర్ఎస్ కార్యకర్తలో చర్చనీయాంశమైంది.ఎది ఎమైన యంగ్ డైనమిక్ లీడర్ కెటిఆర్ లెజండర్,ఉద్యమనేత,అభివృద్ధికి దిక్సూచి అని చెప్పక తప్పదు.

## సత్యమ్మ కుటుంబానికి అండగా ఉంటాం



ఆర్థిక సహాయం అందజేస్తున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 05,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ మాజి సర్పంచ్ సత్యమ్మ గురువారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ గ్రామానికి చేరుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ సత్యమ్మ కుటుంబానికి అండగా వుంటుందని తెలిపారు. అనంతరం దహన సంస్కరణలకోసం రూ. 5000వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు. కృష్ణారెడ్డి, నాయకులు గోబ్ర్యా నాయక్, మల్లేష్‌గౌడ్, వెంకటేష్, జగన్‌మోన్‌రెడ్డి, చంద్రకాంత్, మంగ్య నాయక్, తదితరులు ఉన్నారు.

## ఛలో అలంపూర్ పోస్టర్ విడుదల



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు.

**షాద్‌నగర్, అక్టోంబర్ 5, (ప్రభాతవార్త) :**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన మాదిగల విశ్వరూప మహాపాదయాత్రను విజయవంతంచేయాలని, ఈనెల 7న ఛలో అలంపూర్ కార్యక్రమానికి తరలి రావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రంగణంలో విశ్వరూప మహాపాదయాత్ర పోస్టర్‌ను స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు, జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మా ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పాదయాత్ర చేపట్టడం జరిగిందని, పల్లెలన్నింటిని ఏకం చేస్తూ బీజేపీ చేస్తున్న మోసాన్ని చేదించి జాతికి విజయాన్ని అందించేలా జాగృతం చేస్తామంటూ వారు పేర్కొన్నారు. విశ్వరూప మహాపాదయాత్రను విజయవంతం చేయడానికి మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అలంపూర్‌లో మందకృష్ణ మాదిగ చేపడుతున్న ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జీ రవికుమార్, ఫరూక్‌నగర్ మండల కన్వీనర్ పాండు, నాయకులు లక్ష్మయ్య, పరమేశ్వర్, నవీన్‌కుమార్, సురేష్,, రవికుమార్, రమేష్, భీమ్లా నాయక్, శ్యామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కెటిఆర్ పర్యటన... ప్రతిపక్షాల నాయకుల అరెస్టులు

**షాద్‌నగర్, అక్టోంబర్ 5, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలిక మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గురువారం షాద్‌నగర్‌కు వస్తుండటంతో స్థానిక పోలీసులు ప్రతిపక్ష నేతలను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెల్లవారు జాము నుంచే బీఎస్పీ, ఎన్ఎస్‌యూఐ తదితర విద్యార్థి సంఘాల నాయకులను తమ తమ ఇండ్ల వద్దనే అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను అపలేరని, ప్రజా గొంతులను అనుచలేరని వారు మండి పడ్డారు. ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన, స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారని వారు విమర్శించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి షాద్‌నగర్ ప్రాంత ప్రజలను మోసం చేశారని, మళ్లీ ఎన్నికల సమయం రావడంతో మరో మోసం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ చూస్తుందని వారు ఆరోపించారు. హామీలు నెరవ్వేని మోసపూరితమైన బీఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రజలు నమ్మొద్దని ఈ సందర్భంగా వారు కోరారు.అరెస్టులు అయిన వారిలో బీఎస్పీ నాయకుడు శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ,విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రభుత్వం పెద్దపీట

### -ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, అక్టోబర్ 5 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గునగల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరెలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని క్రీడా ప్రాంగణాలు ఉన్న గ్రామాలకు కెసిఆర్ స్పోర్ట్స్ కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ మండల అధ్యక్ష. ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చ భాష, నాయకులు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.



మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

## వేరిగుడ్ రాజు చాలా బాగా కట్టించావు

-అట్టహాసంగా గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం

-సర్పంచ్‌ను అభినందించిన మంత్రి కెటిఆర్



చాకలిధనిగుట్ట తండాలో గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం అనంతరం సర్పంచ్‌కు పూలబోకే ఇస్తూ అభినందిస్తున్న మంత్రి కెటిఆర్

**నందిగామ అక్టోబర్5,ప్రభాతవార్త :** నందిగామ మండలంలో నూతనంగా నిర్మించిన చాకలిధనిగుట్ట తండా గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం రాష్ట్ర ఐటి,పుర పాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రారంభించారు.శభాష్ రాజు చాలా బాగా కట్టించావు...కిప్ ఇట్ ఆఫ్ అంటూ సర్పంచ్ రాజు నాయక్‌ను మంత్రి అభినందించారు. అంతేకాకుండా సర్పంచ్‌ను కుర్చిలో కూసోబెట్టి పూలే బోకే ఇస్తూ మంత్రి ప్రశంసల జల్లు కురిపించారు.అంతకుముందు మంత్రులు కెటిఆర్ పట్నం మహేందర్ రెడ్డిలు గ్రామపంచాయతీ ఆవరణలో ప్రతిష్టించిన తెలంగాణ తల్లీ ,మహాత్మున్ని ,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి మంత్రి ఆవిష్కరించారు.ఈ వేడుకల్లో మంత్రుల వెంట జడ్పిచైర్‌పర్సన్ అనితారెడ్డి,ఎంపిపి ఎం.ప్రియాంక,వైస్ ఎంపిపి ఎం.మంజులా,కొత్తూరు జడ్పిటిసి ఎమ్మె శ్రీలత,ఉప సర్పంచ్ విస్లావత్ రాణి,వార్డుమెంబర్లు జెమిని తాల్ల గణేష్,లింబ్యా,చందర్,జెట్టావత్,రాందాసు నాయక్,జాంప,కిషన్ నాయక్,విస్లావత్ గోపాల్, జెట్టావత్ విజయ్ నాయక్,ముడావత్ గబ్రు నాయక్,ఆనంద్ నాయక్,బిచ్యా, జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,ఎంపిడివో బాల్ రెడ్డి,ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల రిజర్వేషన్‌పై త్వరగా తేల్చాలి

-ముదిరాజ్ యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతి అశోక్

**దౌల్తాబాద్, అక్టోబరు 5 ప్రభాతవార్త:** ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చకపోవడంతో ముదిరాజ్‌లు తీవ్రంగా నష్టపోతున్నారని ముదిరాజ్ యువ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతి అశోక్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశంపై తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## కేఎల్ఆర్ లేదా రమేష్ మహరాజ్‌కే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి

-వారిద్దరిలోఎవరికి ఇచ్చిన వారి తరపున ప్రచారం చేస్తామని తీర్మానం

**పెద్దేముల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** కేఎల్ఎఆర్ లేదా రమేష్ మహరాజ్‌కు తాండూరు టికెట్ ఇవ్వాలని, వారిద్దరిలో ఎవరికి ఇచ్చిన వారి తరపున ప్రచారం చేస్తామని జడ్‌పిటిసి ధారాసింగ్, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, బీసీ సెల్ అధ్యక్షులు బుద్దారం వెంకటయ్య, మండల కోఆప్షన్ సభ్యులు నసీర్,తట్టెపల్లి యంపిటిసి శంకర్,జగన్ తదితరులు తీర్మాణం చేసారు. గురువారం తాండూరు పట్టణంలోని వైట్ ప్యాలెస్‌లో తాండూరు. పెద్దేముల్ మండలాల కాంగ్రెస్‌పార్టీ కార్యాకర్తలకు శిక్షణ కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేఎల్ఆర్ లేదా రమేష్ మహరాజ్‌కు కాకుండా కాంగ్రెస్ టికెట్ ఎవరికి ఇచ్చిన ప్రచారం నిర్వహించబోమని తేల్చిచెప్పారు. తాండూరు ప్రజలు కేఎల్ఆర్ లేదా రమేష్ మహరాజ్ పట్ల ఆసక్తి చూపుతున్నారని, వారిద్దరిలో ఎవరికి ఇచ్చిన తామంత కలిసి కట్టుగా పార్టీ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. వారిద్దరు కాకుండా వేరేవరికి ఇచ్చిన తాము కాంగ్రెస్‌పార్టీ తరపున ప్రచారం చేయబోమని తీర్మాణం చేసారు. పార్టీ పటిష్టతకు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా కృషిచేయాలని శిక్షణ ఇచ్చారు. బిజెపి, బిఆర్ఎస్‌కు చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ప్రజాసంక్షేమం, అభివృద్ధే కెసిఆర్ సర్కార్ లక్ష్యం

-ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమం, అభివృద్దే సిఎం కేసిఆర్ సర్కార్ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్‌లో పెద్దేముల్ మండలంలోని 17 మంది లబ్దిదారులకు శాధి ముబారక్, 6 గురు లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. ఈ సందర్బంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్‌పార్టీ ప్రదాన ధ్యేయమని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. సిఎం కేసిఆర్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమాన్ని చూసి ఆయా పార్టీల నుంచి బిఆర్ఎస్ లోకి వలసలు ప్రారంభమయ్యాయని అన్నారు. రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, సిఎం కేసిఆర్ హ్యాట్రిక్ సిఎం అని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయాలు ఆర్థిక సాయం

-మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్

**కోట్‌పల్లి,అక్టోబరు 05, ప్రభాతవార్త;** తెలంగాణ ప్రభుత్వం పేద బీసీ కుల వృత్తులకు ఆర్థికం చేయడం చాలా సంతోషంగా ఉందని కోట్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. గురువారం నాడు తాండూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి చేతుల మీదిగా కోట్‌పల్లి మండలానికి చెందిన 15, మంది లబ్దిదారులకు ఒక్కోక్కరికి లక్ష రూపాయాలు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ. ఇందులో కోట్‌పల్లి గ్రామానికి చెందిన 9, ఒగులాపూర్ గ్రామానికి చెందిన 2, ఇందోల్‌కు 4, మొత్తం 15 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు, పేద దళితుల కోసం దళిత బంధు, బీసీల కోసం బీసీ బంధు పథకం ఎంతో మంది పేదల లబ్ది చెంది అభివృద్ది చెందాలనే ఉద్యేశ్యంతో ఈ పథకాలు మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టాడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవి, తదితరులు ఉన్నారు.



బీసీ కుల వృత్తులకు చెక్కులను పంపిణీ చేస్తున్న తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

# దేశంలోనే అతిపెద్ద విజయ మెగా డైరీ

-రావిరాలలో 250 కోట్లతో ఏర్పాటు

-ప్రారంభించిన మంత్రి కెటిఆర్



విజయ మెగా డైరీని ప్రారంభిస్తున్న మంత్రి తారక రామారావు.



మహిళలకు కరాచలనం ఇస్తున్న మంత్రి తారక రామారావు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి హైదారాబాద్ అక్టోబర్ 05 ప్రభాతవార్త :** ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అమ్ముతుంటే తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక చేయూతనిచ్చి కాపాడుకుంటుందని, వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై తరతరాలుగా ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతాంగాన్ని కాపాడుకోవడానికే 246కోట్ల వ్యయంతో అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ మెగా విజయడైరీకి నాంది పలికినట్లు రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ది శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు, గురువారం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాలలో రాష్ట్ర మంత్రులు పి.సబితాఇంద్రారెడ్డితో కలిసి 40 ఎకరాలలో విస్తరించిన విజయ మెగా డైరీని ప్రారంభించి పాడి రైతులకు అంకితం చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ... విజయ మెగా డైరీని గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సహంతో విజయ మెగా డైరీ దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ఎదిగి పాడి పరిశ్రమ రంగంగా చరిత్ర మార్చిందని వివరించారు. త్వరలో పాడి రైతులకు 350కోట్ల ఇంసెంటీవ్ డబ్బులు విడుదల చేసి ఇచ్చిన మాట నిలుపుకుంటామని హామి ఇచ్చారు. ప్రధాని మోడి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, నేడు రైతులకు మరిన్ని కష్టాలు రెట్టింపు చేశాడని ఆరోపించారు. పాడి రైతులకు మరిన్ని పారితోషకాలు ఇచ్చి వారి ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు. విజయ డైరీ సామార్ధ్యాన్ని లక్షన్నర లీటర్ల నుండి నాలుగు లక్షల లీటర్లకు పెంచామని, ఇంకా విస్తృతం చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో మూడున్నరకోట్ల వరి ధాన్యం ఉత్పత్తి చేసి పంజాబ్, హర్యానా, వంటి రాష్ట్రాలను వెనక్కి నెట్టామని గుర్తు చేశారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అందజేసి రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసుకోవడానికి అండగా నిలవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ది సంక్షేమ పథకాల ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మయ్య, తుక్కుగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్, ఎ.రాజు నాయక్, రవినాయక్, ఆర్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సభలో... ఆశావర్కర్ల ఆందోళన

## - కట్టడి చేయలేకపోయిన పోలీసులు



సభలో ఆందోళనలు చేస్తున్న ఆశవర్కర్లు.

**షాద్‌నగర్, అక్టోంబర్ 5, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఎమ్మెల్యే అంయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో రాష్ట్ర ఐటీ, పురపాలిక శాఖ మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో స్థానిక ఆశ వర్కర్లు ఒక్కసారిగా ఆందోళనలు చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతూ కేటీఆర్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. దీంతో స్పందించిన మంత్రి కేటీఆర్ ఆశవర్కర్లు ఉత్తమైన సేవలు అందిస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ గౌరవ వేతనాలు అందజేస్తున్నారని వివరించారు. అదేవిధంగా భవిష్యత్తులో తప్పకుండా వారి డిమాండ్లు తీర్చేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అయితే సభలో ఆశ వర్కర్లు ఒక్కసారిగా నిరసనలు తెలియజేస్తుండటంతో మంత్రి అసహనం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు వారిని కట్టడి చేయడానికి ప్రయత్నించిన ఆశవర్కర్లు తమ నిరసనలను అపలేదు. అనంతరం సభ ముగిసిన వెంటనే మార్కెట్‌యార్డు వద్ద ఆశవర్కర్లు పెద్ద ఎత్తున జతీయ రహదారిపై బైఠాయించి ఆందోళనలు చేపట్టారు. దీంతో సభ ప్రంగణం, జాతీయ రహదారి పూర్తిగా ట్రాఫిక్‌తో నిండి పోయింది. ఆశవర్కర్ల అనుహ్య చర్యకు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరించారని పలువురు బహటంగా చర్చించుకున్నారు. ఈ సభలో ఆందోళన చేపట్టడానికి కొత్తూరు నుంచి భారీగా ఆశవర్కర్లు సభకుతరలి రావడం గమనార్హం.

# బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్,అక్టోబర్5,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే పట్న నరేందర్‌రెడ్డి అన్నారు.బొంరాస్‌పేట్ మండల పరిధిలోని చౌదర్‌పల్లి,బాపల్లితాండ,హంసన్‌పల్లి,బుర్రితాండ,గ్రామాలలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.చౌదర్‌పల్లి,నాగిరెడ్డిపల్లి గ్రామాలలో 20లక్షలలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాలు,చౌదర్‌పల్లిలో పల్లెదవకన 20 లక్షల రూపాయలతో ఉన్నత పాఠశాలలో కాంపౌండ్ గోడ,ముత్రశాలలకు 27 లక్షలు,ముదిరాజ్ భవనం 15లక్షలు,మైనార్టీ కాంపౌండ్ గోడకు 10 లక్షలతో,బుర్రితాండ అనుబంధంగా ఉన్న భోజన్నగడ్డతండా నుండి మైసమ్మగడ్డతాండ వరకు 130లక్షలతో నూతన బీటీరోడ్డు,హంసన్‌పల్లి నుండి సత్తార్‌కుంట నుండి చేట్టుపల్లితాండ వరకు 260లక్షలతో బీటీరోడ్డు,మూడుమామిళ్ళతాండ కల్వర్టు నిర్మాణంకు 40లక్షలు,20లక్షలతో లింగయత్ కమ్యూనిటీహల్,10లక్షలతో స్పోర్ట్సు కిట్ అందించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.కొడంగల్ నియోజకవర్గంను గతంలో చాలా మంది నాయకులు పరిపాలించడం జరిగిందని ఇక్కడ వారు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో 5సంవత్సరాలలో చేసి చూపించడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరికిఅభివృద్ధి,సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు.



.అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాంరెడ్డి,ఎచ్ఎం శ్రీహరిరెడ్డి,ఎంపిడిఓ వెంకన్నగౌడ్, ఈఓపిఆర్‌డి పాండునాయక్,పార్టీ అధ్యక్షులు యాదగిరి,చాంద్‌పాష,పిఏసిఎస్ చైర్యన్ విష్ణువర్ధన్‌రెడ్డి,రైతుబంధు అధ్యక్షులు మహేందర్‌రెడ్డి,ఎంపిపి హేమీబాయి,వైస్ఎంపిపి శ్రావణ్‌గౌడ్,మాజీ వైస్ఎంపిపి నారాయణరెడ్డి,ఎంపిటీసిలు తిరుపతయ్య,సర్పంచ్ వెంకటమ్మ,యూత్‌నాయకులు నరేష్,రవిగౌడ్,వివిధ శాఖల అదికారులు పంచాయతీ కార్యదర్శులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లు పొందిన ప్రతి ఒక్కరూ అదృష్టవంతులు



రాంపల్లిలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్ల పత్రాలను అందజేస్తున్న డిప్యూటి స్పీకర్ పద్మారావు

**కీసర,అక్టోబరు5,ప్రభాతవార్త:** డబుల్ బెడ్ రూం ఇండ్లు పొందిన ప్రతి ఒక్కరూ అదృష్టవంతులు అని డిప్యూటి స్పీకర్ పద్మారావు అన్నారు.గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో 2845 డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు అందజేశారు.అంబర్‌పేట్ లబ్దిదారులకు 1164,యాకుత్‌పుర లబ్దిదారులకు 1080, ఉప్పల్ లబ్దిదారులకు 601,లోకల్ కోటలో 181 ఇండ్లను 2వ విడతలో భాగంగా అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సొంతింటిని నిర్మించి ఇవ్వడానికి సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇండ్లను అందజేస్తున్నారని తెలిపారు.రాష్ట ప్రభుత్వం డబుల్ బెడ్ రూం పంపిణీలో అర్హులైన వారికి అందజస్తుందని దీనీలో అన్‌లైన్ విదానం ద్వారా ఇళ్ళ,ఫ్లోర్ కేటాయింపులు ఎలాంటి అవకతవకలు,రాజకీయాలు,పైరవీలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా అర్హులైన లబ్దిదారులకు ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడంలో అధికారుల కృషజ ఎంతో ఉందని వివరించారు.దేశంలో ఏక్కడా లేని విదంగా తెలంగాణ ప్రభుత్వం సకల సౌకర్యాలతో డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించిందని పేర్కొన్నారు.దేశంలో 28 రాష్ట్రాలలో ఏ సీఎం చేయనిది చేసి చూపారని చెప్పారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు.ఈ ప్రాంతంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు పొందిన ప్రతి ఒక్కనూ అదృష్టవంతులని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టే ప్రతి అభివృద్ది కార్యక్రమం చరిత్ర సృష్టించేదిగా ఉంటుందని అలాంటి సీఎం దేశంలో లేరని అన్నారు.ప్రతి నిత్యం ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తూ వారికై అనేక పథకాలు అందజేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ స్దానంలో ఉంచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కమీషనర్ రాజేంద్రకుమార్,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట మండల కార్యాలయం ఎదుట సిపిఐ రిలే నిరహార దీక్షలు

-రెండవ రోజు దీక్షలు విరమించిన వైనం



శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు రిలేనిరహార దీక్షలో పాల్గొని నిరసనలు తెలిపిన దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ సిపిఐ చేపట్టిన రెండు రోజుల రిలే నిరహారదీక్షలు గురువారం సాయంత్రం ముగిశాయి. శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు రిలే నిరహారదీక్షలు చేసి ప్రభుత్వానికి తమ నిరసనలు తెలియజేశారు. జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పాల్గొని సాయంత్రం నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఇళ్లస్థలాలు,పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూసమస్యలను, ధరణి ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములకు ప్రత్యామ్నాయంగ భూములు,పట్టాలు, నష్టపరిహారం ఇవ్వాలని జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు భూసమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు జరిగిన రిలే నిరహారదీక్షలో పాల్గొన్న వారికి వారు దన్యవాదాలు తెలిపారు. దీనిలో ఆయనతో పాటు జిల్లా నాయకులు సిహెచ్ దశరథ, పలువురు మహిళలు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ గట్టున ఉంటావు ఓటరన్న?

- సినిమా పాటను గుర్తు చేస్తూ ఓటర్లను అడిగిన మంత్రి కెటిఆర్

**షాద్‌నగర్, అక్టోంబర్ 5, (ప్రభాతవార్త) :** బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ... ఓటర్లను రంగస్థలం సినిమాలోని పాటను ఉద్దేశిస్తూ ఏ గట్టున ఉంటావు ఓటరన్న అంటూ ప్రజలను అడిగారు. షాద్‌నగర్ సభ వేదిక నుంచి మా నాయకుల అందరి తరుపున ఓటరన్నలను అడుగుతున్నా అంటూ... ఈ గట్టున 73 వేల కోట్లతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిన బీఆర్ఎస్ ఉంది... ఆ గట్టున... 60 ఏళ్ల ప్రజలను పీడించిన కాంగ్రెస్ పార్టీ ఉంది... ఈ గట్టున కేసీఆర్ ఆశీర్వాదంతో నిలిచిన షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజన్న ఉన్నాడు. ఆ గట్టునేమో రైతులను సర్వనాశనం చేసిన కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయి. ఈ గట్టునేమో బీదవారికి పేద వారికి అండగా నిలిచే అంజన్న ఉన్నాడు. ఆ గట్టునేమో పేద ప్రజలను దోచుకున్న తీన్న రాబందులు ఉన్నారు అంటూ మీ ఏ గట్టున ఉంటారో చెప్పాలంటూ తనదైన శైలిలో సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఎమ్మెల్యే అంజన్నను గెలిపిస్తే తమ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి ఈ సందర్భంగా ప్రజలను కోరారు.



ఎమ్మెల్యేను గెలిపించాలంటూ ప్రజలకు కోరుతున్న మంత్రి కేటీఆర్

## ముందస్తుగా కాంగ్రెస్ నాయకులు అరెస్టు

**కోట్‌పల్లి,అక్టోబరు 5, ప్రభాతవార్త :** వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ సభను అడ్డుకుంటారని నేపథ్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు.గురువారం నాడు మోత్కుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వికారాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పి, నర్సింహరెడ్డి, కోట్‌పల్లి మండల యూత్ అధ్యక్షులు పి, క్రిష్ణరెడ్డిలను ఉదయం ఎనిమిది గంటలకు కేటీఆర్ పర్యాటన నిమిత్తం ముందస్తు చర్యల్లో భాగంగా వారిని అదుపులోకి తీసుకోని కోట్‌పల్లి పోలీసు స్టేషన్‌కు స్థానిక ఎస్సై స్రవంతి తరలించారు.

## అడిగిన వెంటనే బోరు మంజురు చేసిన ఎమ్మెల్యే



కోట్‌పల్లి మండల కేంద్రంలో ఈద్గా వద్ద బోరు వేయిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**కోట్‌పల్లి,అక్టోబరు 05, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలో జమా మసీద్ సదర్ సయ్యద్ అన్వర్ మరియు మైనార్టీ సోదరులు తాండూర్ శాసన సభ్యులు పైలట్ రోహిత్‌రెడ్డి గారిని ఈద్గా దగ్గర బోరు వేయించాలని తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అడిగిన వెంటనే బోరు బావి మంజురు చేయించి జరిగిందని కోట్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం నాడు మండల కేంద్రంలో ఈద్గా దగ్గర బోరు బావి తవించడం జరిగిందని వారు పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఆనంద్, సీనియర్ నాయకులు పతంగి పాండు, సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కుమ్మరి లాల్లప్ప,బుగ్గాపురం నర్సింలు, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్తా, దినేష్, ఇక్బాల్, అసద్ మైనార్టీ సోదరులు తదితరులు ఉన్నారు,

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**బొంరాస్‌పేట్అక్టోబర్5,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో విజయం సాధించిన యువకులకు బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.గురువారం గ్రామంలోని ముదిరాజ్ భవనం దగ్గర సంఘం సభ్యల అధ్వర్యంలో పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన బాపల్లి మారుతి,కురువ వెంకటేష్‌ను శాలువ పూలదండతో సన్మానించారు.పేదకుటుంబాల నుండి వచ్చిన వారు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాల సంతోషం ఉందనిగ్రామప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యసహకార సంఘం అధ్యక్షులు ఆకుల రాములు,ఉపాధ్యాక్షులు లక్ష్మయ్య,సభ్యులు రమేష్,ఆశోక్,లక్ష్మయ్య,శివ,దస్తయ్య,ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గోన్నారు.

## సాయి మందిరంలో ఘనంగా ప్రత్యేక పూజలు

**పూడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** పూడూరు మండలకేంద్రం సమీపంలోని సాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయి మందిరం ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి మండలంలోని వివిధ గ్రామాలనుండి బారీ ఎత్తున రోగులు హాజరై వైద్య పరీక్షలను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా హాజరైన రోగులకు ఉచిత సేవలతోపాటు మందులను అందజేశారు.ఈ సందర్భంగా మందిరంలో పూడూరు గ్రామానికి చెందిన పట్లోళ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు,పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకై వస్తున్నా

-బుయ్యని మనోహర్‌రెడ్డి

**కుల్కచర్ల అక్టోబర్ 5,ప్రభాతవార్త :** పరిగి నియోజకవర్గంలో ఒక వ్యక్తి ప్రాభల్యం నడుస్తున్నదని ప్రజలకు సేవచేసే అవకాశం లేకపోవడంతో బిఆర్ఎస్ పార్టికి రాజినామా చేస్తున్నానని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు.గురువారం కాంగ్రెస్ పార్టిలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసిన శుభ సందర్బంగా కుల్కచర్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టి ముఖ్య నాయకులు హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా జిల్లా ఉపాద్యక్షుడు బొలుసని భీంరెడ్డి మాట్లాడుతూ కుల్కచర్ల మండలంలో జడ్‌పిటిసిగా ప్రస్తుతం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డిసిసిబి చైర్మన్‌గా కుల్కచర్ల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు.మండలం లోని తిర్మలాపూర్ గ్రామంలో గోడాన్స్ రైసెమిల్‌తో పాటు కుల్కచర్ల మండల కేంద్రంలో పాత సొసైటి భవనాన్ని కూల్చి ప్రజలకు ఉపయోగకరమైన మిని ఫంక్షన్‌హల్ ప్రాథమిక సహకార సంఘం నూతన బవనం డిసిసి బ్యాంక్ తదితర అభివృద్ధి పనులు చేశారని తెలిపారు.ప్రజాసేవకై పరితపించే నాయకులు కాంగ్రెస్ పార్టిలోకి రావడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి బ్లాక్‌బి అద్యక్షుడు కర్రె భరత్‌కుమార్,మాజి ఎంపిపి అంజిలయ్యగౌడ్,కుల్కచర్ల ఎంపిటిసి చెలిమిల్ల ఆనందం, ఆంజనేయులు,ఎంపిటిసిల ఫోరం మండల అద్యక్షుడు రాంలాల్,కనకం మొగులయ్య, టిఆర్ఆర్ సోషల్‌మీడియా కన్వీనర్ భీంభాస్కర్,రాంచందర్,సీనియర్ నాయకులు తమ్మలి రాంచంద్రయ్య,కో ఆప్షన్ మెంబర్ షఫి తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం విశేష కృషి

-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 5. ప్రభాతవార్త :** మారుమూల గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని కోనాయిపల్లి, మైసిరెడ్డిపల్లి, సైదోనిగడ్డ తండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవణాలను గురువారం సాయంత్రం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలు అనుబంధ గ్రామాలుగా, తండాలుగా ఉండి అవి అభివృద్ధికి నోచుకోవని ముందుగానె గ్రహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయా గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మార్చి సమూల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా తండాలకు చిన్న గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ గ్రామాలల్లో ఎలాంటి సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. అనంతరం మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని 2, 4, 13, 14, 15, 16వ వార్డులల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంఖుస్థాపనలు చేశారు. రాత్రి పొద్దుపోయే వరకు ఈ కార్యక్రమాలు నిర్వయించడం గమనార్హం. కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, వైస్ ఎంపిపి వెంకటేష్, మాజి జడ్పిటిసి శైలజ హరినాథ్, పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, శేఖర్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్ శేఖర్, కరుణాకర్, సుజాత, మున్సిపల్ కౌన్సిలర్ దేవ, హరికృష్ణ యాదవ్, ఉమా నాగరాజు, నాయకులు విజయనందరెడ్డి, రాజమల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బలరాం రెడ్డి, సురేష్‌రెడ్డి, ధన్‌రాజ్ నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ భవణాన్ని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి